ANDHRA BHOOMI
HYDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112872

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్	249 సెం మీ వరకు సెం మీ	16	4-00
కంటూర్లు	250 సెం మీ 12 నెలలకు		3-00
కంపెనీ టెండర్లు కోర్టు నోటీసులు			5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాల సెం మీ		రు	4-00
ప్యానల్స్ క్యాబినెట్		రు	30/-
కంటూర్లు 120 ప్యానల్స్ 12 నెలలు		రు	25/-

(సరకార్థి 10% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-20	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ ఆం ప్ర.

సంపుటి: 13 సంచిక 246 • సికిందరాబాద్ 30—6—1973 శనివారం • 6 పేజీలు: 14 పైసలు

భిన్నప్రతిపాదనలదృష్ట్యా కొత్తసూత్రరూపొందించడానికి కేంద్రయత్నం

పేర్పాటువాదులతో చర్చలకు మరికొంతవ్యవధితీసుకొనేసూచన

విశాఖకోర్టులో నక్సలైట్ వర్గాల ఘర్షణ

విశాఖపట్టణం, జూన్ 29 (యు.ఎన్.ఐ)

నక్సలైట్ ఖైదీలని వక్కర్తి వర్గాల నేడు విశాఖపట్టణం కోర్టులో మర్దనకు పాల్పడ్డారు. ఆ సందర్భంలో ఒక పోలీసు అధికారి గాయపడ్డారు.

రెండు వర్గాలవారూ పరస్పర దూషణలకూ ఆరోపణలకూ సవాళ్ళకూ తలపడడంతో అరగంటకు పైగా కోర్టులో తీవ్ర సంచలనగోళ పరిస్థితి నెలకొన్నది చివరకు ఒక వర్గంవారు తమ ప్రత్యర్థి వర్గంపై లారీ పైకరగా అడ్డుకోబోయిన పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు సూరావుకు ఆ కుర్చీ తప్పి తగిలింది. దానితో ఆయనకు తలపై గాయం తగిలింది.

దానికి పరిగా, వెంటే విచారణకి ప్రత్యర్థి వర్గం యత్నించింది అయితే ఎలాగో దానిని నివారించగలిగారు

పార్వతీపురం కుట్ర కేసు విచారణ (మిగతా 2వ పేజీలో)

అభివృద్ధి సంస్థ నుండి 250 లక్షల డాలర్ల సహాయం

కొలంబో, జూన్ 29 పి. టి. ఐ)

250 లక్షల డాలర్ల మేర వివిధ తరగతులలో భారత ప్రభుత్వానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహాయం మంజూరు చేసినది.

తెలంగాణ సమైక్యతావాదవర్గాలతో ఢిల్లీలో వచ్చేనెలమరో విడత చర్చలు జరిపేఅవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 29

రాష్ట్ర రాజకీయ ప్రతిష్ఠంభనను తొలగించడానికి కేంద్ర నాయకత్వం తెలంగాణా ప్రాంతానికి చెందిన సమైక్యతావాద కాంగ్రెస్ నాయకులతో ఢిల్లీలో వచ్చే నెల మరో విడత చర్చలు జరుపవచ్చునని నేడిక్కడ తెలియవచ్చినది.

తెలంగాణ ప్రాంతపు సమైక్యతావాద కాంగ్రెస్ నాయకులలోని ఇరువర్గాలవారు శ్రీయుతులు ఎ. రామల్లు, జి వెంగళరావు, పి. వరసారెడ్డి (వేర్వేరు సమైక్యతావాదులు) శ్రీయుతులు జి రాజారాం, ఎం మణిక్‌రావు సి జగన్నాథరావు కొన్ని షరతులకు లోబడి సమైక్యతను కోరుతున్నవారు) ఢిల్లీనుండి నేడు ఇక్కడికి చేరుకోవడంతో కేంద్రనాయకత్వం అవలంబించే వైఖరి సూచనప్రాయంగా తెలిసింది

సమైక్యతావాదులైన ఉభయ వర్గాల నాయకులు గత వారం రోజులు ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. వి వసరిమోహన్ రావు రేపు ఇక్కడికి చేరుకొంటారు.

కేంద్ర మంత్రులు శ్రీయుతులు ఉమాశంకర్ దీక్షిత్ కె సి పంత్ దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశం సందర్భంగా రేపు ఇక్కడికి వస్తున్నారు వారు చర్చలకు కొనసాగించవచ్చునను కొంటున్నారు కాని సమగ్రంగా చర్చలు కొనసాగించడానికి వారికి తీరిక ఉండక పోవచ్చునని యు. ఎన్ ఐ విలేకరి అభిప్రాయపడ్డారు

ప్రాంతీయ సంఘాన్ని, ముల్కీనిబంధనలను రద్దు చేయాలన్న రాజకీయులు ప్రతిపాదనలు ఇప్పుడు కేంద్రపు క్రొత్త పరిశీలనలో ఉన్నాయి

పాంతీయ సంఘాన్ని రద్దుచేయ నన్న సూచనను వ్యతిరేకిస్తున్న రాజకీయవర్గం మూడు తమే పరిమితం చేయాలన్న రాజకీయ ప్రతిపాదనలు ఇప్పుడు కేంద్రపు క్రొత్త పరిశీలనలో ఉన్నాయి

(మిగతా 2వ పేజీలో)

అధికారులను ముట్టుపంపడానికి ఇంకా అంగీకరించలేదు

ఢిల్లీలో అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29 (పి టి.ఐ)

ముడిలో చర్చలకై అధికారుల ప్రతినిధి వర్గాన్ని పంపడానికి ఇండియా అంగీకరించినదంటూ ఐక్యరాజ్యసమితి ప్రతినిధికి పాకిస్తాన్ తెలియచేయడం పట్ల ఢిల్లీలోని అధికార వర్గాలవారు విస్మయం ప్రకటించారు

పాకిస్తాన్ తాజాలేఖకు ఇండియా ఇంతవరకు ఇంకా సమాధానం పంపలేదని యీ వర్గాలవారు చెప్పారు

ఇతరులు దేనిని స్పష్టం చేసినట్టు, పాకిస్తాన్ జూన్ 23వ తేదీన వ్రాసినలేఖ జూన్ 24వ తేదీన న్యూఢిల్లీలో అందినది బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రతింపూ భారత ప్రభుత్వ యీ లేఖలోని అంశాలను పరిశీలిస్తున్నదని అధికార ప్రతినిధి చెప్పారు

ఇండియా సమాధానం పంపనిదే సమాధానం అందిట్టు పాకిస్తాన్ ఐక్యరాజ్యసమితికి ఎలా తెలియ చేయగలిగినదో అర్థం కావడ లేదని యీ వర్గాలవారు చెప్పారు

క్రూడ్ ఆయిల్ ధర హెచ్చింపునకు అనుమతి

న్యూఢిల్లీ జూన్ 29 యు ఎన్ ఐ

విదేశీ చమురు కంపెనీలు దిగుమతి చేసుకొనే క్రూడ్ ఆయిల్ ధరను బ్యారలికు పదిసెంట్లమేర ఈ నెల ఒకటవ తేదీన పెంచడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది

బ్యాషెల్ కార్పొరేషన్ కంపెనీలు దిగుమతి చేసుకొనే క్రూడ్ ఆయిల్ కోసం బ్యారల్ ఒక్కంటికి 2 పాయింటు 35 డాలరుమేర విదేశీమారక ద్రవ్యం వారిపై ప్రభుత్వం అనుమతి నిచ్చింది ఎస్సో కంపెనీ దిగుమతిచేసుకొనే క్రూడ్ ఆయిలుకు 2 పాయింటు 28 డాలర్ల రేటు చెల్లిస్తున్నారు

గత ఏప్రిల్‌లోనే ఈ ధరను 9 సెంట్లు మేర హెచ్చించడానికి అనుమతించారు.

చమురు ఉత్పత్తిదారుల దేశాలు, పెట్రోలియమ్ ఎగుమతిదారుల సంస్థ మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం ప్రకారం ధరలు పెరగడం వల్ల మళ్ళీ ఇప్పుడు ఆ ధర హెచ్చింపునకు ప్రభుత్వం అనుమతించింది.

బీహార్ ముఖ్యమంత్రిగా పాండే స్థానే అబ్దుల్ గఫూర్ ఎంపిక

ఉభయవర్గాల సమ్మతితో కాంగ్రెస్ కేంద్ర నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 29 పి టి ఐ యు ఎన్ ఐ

బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలోని రెండు పక్షాల వర్గాలవారు, విధాన పరిషత్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ గఫూర్‌ను ముఖ్యమంత్రిపదవికి అభ్యర్థిగా ఎంపిక చేయడాన్ని అంగీకరించారు

దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ సిద్ధార్థ శంకర్ రే, బీహార్ గవర్నర్ శ్రీ డి కె బరూవాలతో కాంగ్రెస్ అధ్యక్షుడు నిన్న రాత్రి సుదీర్ఘంగా సమాలోచనలు జరిపిన పిమ్మట వేకువ రూము వేళన ఈ నిర్ణయం గ్రహించారు.

చర్చలు పొరబడిమైన కొంతసేపు కుదురగా శ్రీ కేదార్ పాండేను శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రాను సంప్రదింపులకై పిలిపించారు చివరకు ముఖ్యమంత్రిగా ఎంపికైన శ్రీ పూర్ కూడా చర్చలలో పాల్గొన్నారు

లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ గఫూర్‌ను ఎంపికచేసే సమయంలో తాము పూర్తి సంతృప్తిచెందినట్లు పక్షాల వర్గాల నాయకులు శ్రీ పాండే శ్రీ మిశ్రా తదితరులు లేఖ ద్వారా ప్రధానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ పాండే సాధారణ పార్టీ నాయకుడిగా ప్రధాని ఇందిరా గాంధీ నిర్ణయించాలని ఈ నెల 24న సమావేశ మైనప్పుడు బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ తీర్మానించింది

నిన్న రాత్రి సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుని నివాస గృహంలో జరిగింది సమావేశము తెల్లవారుఝామున మూడు గంటల దాకా కొనసాగింది నూతన మంత్రివర్గ నిర్మాణం గురించికూడా వారు అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తున్నది పార్టీలోని అన్ని వర్గాలవారికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉంటుంది మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ పాండేను కోరడం సంభవం

శ్రీ గఫూర్ ముఖ్యమంత్రిగా ఉండడం తమ ఉత్తరులకూ సమ్మతమేనని అయినా ప్రధాని తుదినిర్ణయానికి కట్టుబడి ఉండగలమని పీర్కొంటూ లేఖపై శ్రీ మిశ్రా, శ్రీ పాండే ఉభయులు సంతకాలు చేశారు

పార్టీ సమైక్యత, సమగ్రతలను కాపాడడానికై శ్రీ పాండేస్థానే పార్టీ నాయకుడిని నిర్ణయించ వలసిందని ప్రధాని ఇందిరాగాంధీని అభ్యర్థించాలని లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 24న సమావేశ లో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని వారా లెఖలో ఉదహరించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని నివాసంలో సమావేశం నిన్నరాత్రి 9-30 గంటలకే ప్రారంభమైనా అర్ధరాత్రి 1-30 గంటప్పుడు శ్రీ పాండేను ఆతరాత్రి మరికొంతసేపటికి శ్రీ మిశ్రాను పిలువనంపారు

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా పాత పగలు విస్మరించి ఏకీభావంతోనే వారికి కేంద్ర నాయకులు హితవు చెప్పారు

ఉభయ వర్గాల నాయకుల మధ్య అభిప్రాయభేదం సమైక్యతకు అడ్డుపడ్డ, బీహార్ పరిస్థితి కాంగ్రెస్‌ను పట్టివేయడానికి తోడ్పడే దర్యాప్తుగా పరిశీలకులు భావిస్తున్నారు

ఆ రెండు మతాలలో దేనికి శ్రీ గఫూర్ చెందరన్నది గమనార్హం.

మిశ్రా వర్గీయులలో పలువురికి ఈ ఎంపిక అసంతృప్తి కలిగింది శ్రీ గఫూర్‌కు స్వయంగానే కొంతకాలం ఉన్నప్పుడు పార్టీ నాయకుడుగా ఆయన విధుల నిర్వహణలో ఆయన చాలావరకు మిశ్రావర్గంపైనే ఆధారపడవలసి వస్తుంది. అందువల్ల దృఢంగా తమపక్షాన నిలవలేదన్నదే వారి అసంతృప్తికి కారణం

అయితే మిశ్రావర్గానికి చెందిన ముఖ్యులెవరూ ఎంపిక జరిగేదన్న కారణంగా పాండే అనుయాయులు సంతృప్తిపడుతున్నారు. మిశ్రా వరానికి పాత్రధారులు ఇచ్చినా తమ వయోజనులను శ్రీ గఫూర్ ఉపేక్షించ బోరని వారు ఆశిస్తున్నారు

చిలీలో సైనిక తిరుగుబాటు ప్రణాళిక

సాంటియాగో జూన్ 29 (ఎ పి యు పి ఐ)

చిలీ సైన్యంలో ఒకవర్గం నేడు తిరుగుబాటు చేసి శత్రుస్థావరాలతో ఆయుధాలతో పయనమయి అధ్యక్షుడి భవనంపై దాడి జరిపాయి

అధ్యక్షుడు అంటెండెకు బలపరుస్తున్న సైన్యం ఆ తిరుగుబాటు దళాలను ప్రతిఘటించి చివరకు పూర్తిగా అణచివేసాయి.

రాజధానులందరూ ప్యాక్టరీలకు వెళుతున్న సమయంలో ఆ సంఘటన జరిగినప్పటికీ ఎంతోమంది పౌరులు మృతి చెందారు.

ఆ తిరుగుబాటును పూర్తిగా అణచివేసి కొన్ని గంటలు గడిచాక అధ్యక్షుడు అలెండే ప్రసంగించారు

సూయజ్‌పై ఇజ్రేల్ విమానం కూల్చివేత

కైరో, జూన్ 29 (ఎ పి)

సూయజ్ కాలవ మీద రెండు పై తేలుతూ చెదిన ఫాంటమ్ యుద్ధవిమానాన్ని ఈజిప్టు దళాలు కూల్చివేసినట్టు కైరో రేడియో ప్రకటించింది

గుజరాత్ ముఖ్యమంత్రి పదవి నుండి ఓరుఘా నిష్క్రమణ

అహ్మదాబాద్, జూన్ 29 యు ఎన్ ఐ)

గుజరాత్ ముఖ్యమంత్రి పదవిని శ్రీ మనుభాయ్ దాస్ ఓరుఘా తప్పుకున్నారు. కొత్త నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో తోడ్పడగలనని ఆయన హామీ ఇచ్చారు

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన కొద్దినిమిషాలలోనే శ్రీ ఓరుఘా సతీసమేతంగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ శ్రీ కె కె. విశ్వనాథన్‌కు తమ రాజీనామా లేఖను సమర్పించారు రాజీనామాను గవర్నర్ ఆమోదించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేటంతవరకు పదవిలో కొనసాగవలసిందిగా కోరారు

పార్టీలో చీలికవచ్చిన తర్వాత, మొదట కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినవారు శ్రీ ఓరుఘా పార్టీలో కీచులాటలు మూలాన ఆయన పదవీ విరమణ చేయవలసి వచ్చింది లెజిస్లేచర్ పార్టీలో మద్దతులేక పోవడంవల్ల దిగిపోవలసి వచ్చిన ముఖ్య మంత్రులలో ఆయన రెండవవారు మొదట 1963లో డాక్టర్ జీవరాజ్ మెహతా పార్టీలోని లేక తప్పుకోవలసి వచ్చింది.

రాజీనామా సమర్పించిన అనంతరం శ్రీ ఓరుఘా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ గుజరాత్ ప్రజలకు సేవ చేస్తుండ గలనన్నారు.

పార్టీ ప్రతిష్ఠ

పార్టీ ప్రతిష్ఠను మంట కలిపే ముఠాతత్వాన్ని అంతమొందించ డానికి ఎలాంటి త్యాగమైనా వచ్చినా భరించ వచ్చునని ఆయన అన్నారు

కొత్త నాయకుని ఎన్నుకోవడానికి గాను త్వరలోనే లెజిస్లేచర్ పార్టీని సమావేశ పరుస్తామని ఆయన చెప్పారు.

తిరుగుబాటు వర్గం చేసిన బలప్రదర్శనని ప్రస్తావించి ఢిల్లీ వెళ్ళడానికి ముందే తాము రాజీనామా చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని నిజానికి గత మార్చి 20వ తేదీనాడే తాను రాజీనామా చేయడానికి అనుమతి కోరుతూ అధిష్ఠాన వర్గానికి వ్రాసానని ఆయన ఇప్పుడు ఢిల్లీ వెళ్లిన సమయంలో తిరుగుబాటు వర్గం తమ సంఖ్యాబలాన్ని ప్రదర్శించడం కాకతాళీయమని ఆయన వివరించారు

నాయకుని హక్కు

రాజీనామా చేసే ముందు తన సహచరుడు

(మిగతా 2వ పేజీలో)

పాకిస్తాన్ విచ్ఛిత్తి భారత అభిమతం కాదని ఇరాన్ రాజు ఒప్పుకోలు

న్యూఢిల్లీ జూన్ 29 (యు ఎన్ ఐ

ఇప్పటి పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయడానికి యత్నించడంలో భారత దేశానికి ఆసక్తి లేదని తనకు నమ్మకం కుదిరినట్టు ఇరాన్ రాజు షాహన్‌షాలో ప్రకటించాడు

ఢిల్లీలోని "టైమ్స్ ఆఫ్ ఇండియా" సంపాదకుడు శ్రీ గిరిలాల్ జైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షా పై విధంగా అన్నారు.

"భారత దేశం తనకై తానుగా పాకిస్తాన్‌పై దాడి చేసే తప్ప ఇరాన్ ఇప్పుడు సమకూర్చు కొంటున్న ఆయుధాలను ఎదుర్కోవలసిన పని ఉండదు" అని షా అన్నారు

పాకిస్తాన్ విచ్ఛిత్తి ఉత్పన్నం కాగల ప్రమాదకర పరిణామాలు ఇరాక్ వలెనే భారత దేశం కూడా గ్రహించినదనే భావిస్తున్నానని ఆయన అన్నారు

పాకిస్తాన్ మీద వెలిసిన ఇరాక్ ప్రోత్సహి చదలేనని, భారత దేశంతో శాంతియుత సహజీవన విధానాన్ని అనుసరించ వలసిందని నమ్మకంగా చెబుతున్నానని షా వివరించారు

ఉపఖండంలో శాంతి భారత పయోజనాల దృష్ట్యాకూడా అవసరమని ఆయన అన్నారు.

కొల్లాపురం తాలూకాలో వాగులు పొంగి తొమ్మిది మంది మృతి

హైదరాబాద్ జూన్ 29 (పి టి ఐ)

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం తాలూకాలోని మూడు వాగులు "హఠాత్తుగా పొంగిన వలితంగా అరుగురు స్త్రీలతోసహా మొత్తం తొమ్మిది మంది గిరిజనులు (చెంచులు) అకస్మాత్తు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు నేడు ఇక్కడకు అధికారికంగా సమాచారం అందినది

ఈ నెల ఒకవ తేదీన ఆ సంఘటన జరిగినది దారిలో ఇంత వరకూ ఏడుగురి మృతి దేహాలు దొరకాయి.

ఆ రోజు వేకువ జామున కురుస్తున్న వర్షపు తీవ్రతవల్ల కురిసిన ఫలితంగా ఆ వాగులు పొంగాయి. ఒక వాగులో అరుగురు స్త్రీలు, 14 గొర్రెలు కొట్టుకుపోయాయి. మరి ఎనిమిది మంది కూడా వరదలలో చిక్కుకున్నారు. అయితే వాగో చెట్టు పట్టుకుని ఆ గండం నుండి వారు బయట పడగలిగారు

నాయకత్వం నుండి పి.వి. మర్యాదగా తప్పుకోవాలి

ఆంధ్రులకు ఆమోదమైన పరిష్కారానికి అంగీకరించాలని ఇస్మాయిల్ సూచన

హైదరాబాద్, జూన్ 29 పి టి ఐ)

తెలంగాణా సమైక్యతావాదులు ఆంధ్రులకు ఆమోదయోగ్యమైన పరిష్కారానికి అంగీకరించాలని, శ్రీ పి.వి నరసింహారావు శ్రీ ఓరుఘా మాదిరి వెంటనే పార్టీ నాయకత్వం నుండి మర్యాదగా తప్పుకొని వెళ్ళాలని సమైక్యతావాదులందరి కృతజ్ఞతలందుకోవాలని రద్దయిపోయిన రాష్ట్ర అడ్హాక్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ ఇస్మాయిల్ నేడొక పత్రికా ప్రకటనలో కోరారు.

శ్రీ పి.వి. మర్యాదగా పార్టీ నాయకత్వం నుండి తప్పుకొనకపోతే ఆయనకు శ్రీ కేదార్ పాండేగతి పట్టగలదని శ్రీ ఇస్మాయిల్ హెచ్చరించారు.

పశ్చిమజర్మనీ కరెన్సీ మారకపు విలువ హెచ్చింపు

బాన్, జూన్ 29 (రాయిటర్)

పశ్చిమజర్మనీ కరెన్సీ (మార్క్) విదేశీ మారకపు విలువను నేడు ఐదున్నరశాతం మేరకు హెచ్చించారు

మంత్రివర్గ సమావేశానంతరం విలేకరుల గోష్ఠిలో ఈవిషయం ఆర్థిక మంత్రి ప్రకటించారు

జర్మన్ మార్కుకు యూరప్ దేశాల మార్కెట్‌లో గిరాకీ హెచ్చడంతో ఈ నిర్ణయం గైకొన్నారు. ఈమధ్య యూరప్ కరెన్సీలలోనూ దేనికీ లేనంత రిస్కుంది డాలర్ తదితర కరెన్సీల విషయంలో మార్క్ ధర స్వేచ్ఛా మార్కెట్ పోకడనుబట్టి మారుతూనే ఉంటుంది.

రూపాయమారకరేటుపై ప్రభావం ఉండదని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29 పి టి ఐ)

జర్మన్ కరెన్సీ అయిన మార్క్ విలువను ఐదున్నర శాతం మేర హెచ్చించడం మన రూపాయి మారకరేటుపై దాని ప్రభావమేమీ పెద్దగా పడదని అధికారవర్గాలవారు చెప్పారు

వ్యాగన్లు లూటీచేస్తున్న బృందంపై కాల్పులు: ఒకని మృతి

హైదరాబాద్, జూన్ 29 (పి టి ఐ)

విట్రగుంట మార్షలింగ్ యార్డ్‌లో గత రాత్రి వ్యాగన్లులూటీచేసున్న ఒక బృందంపై రైల్వే రక్షకదళం జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్టు దక్షిణ మధ్యరైల్వే విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

30 మంది సభ్యులుగల ఈ బృందం వ్యాగన్లను తెరలుకొట్టి వాటిలోని సరకులు దోచుకుంటున్నారు ఈ లోగా ఇద్దరు రైల్వే రక్షకభటులు కనిపించేసరికి వారిపై రాళ్ళురువారు గాయాలకు గురిఅయిన రక్షకభటులు ఆత్మరక్షణకై కాల్పులు జరపగా దుండగులలో ఒకరు (మృతిచెందినట్టు) మృతి చెందాడు.

ఐదు సాలుసరివాయిదాల్లో సమితులు, పరిషత్తులకు బకాయిల చెల్లింపు

ప్రభుత్వం నిర్ణయించినట్టు సరీన్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 29

జిల్లాపరిషత్తులకు పంచాయతీ సమితులకూ ఇవ్వవలసి ఉన్న 3 కోట్ల 21 లక్షల రూపాయల మొత్తాన్ని ఐదు సాలుసరి వాయిదాల్లో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

అంత పెద్దమొత్తాన్ని సర్దుబాటు చేయకపోవడంవల్ల జిల్లాపరిషత్తులు పంచాయతీలూ ఆర్థిక చిక్కులను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆ నిర్ణయం గైకొన్నట్టు గవర్నర్ సలహాదారు సరీన్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

ఉపాధ్యాయుల జీతాలకుగాను గతంలో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు తమ ఆకరల్ నిధులనుండి డబ్బులిలింపజేసేవి పన్నులే న విద్యాసెస్సునుండి వచ్చిన మొత్తాలు తమ పరిధిలోని ప్రాథమికపాఠశాలలకు ఎలిమెంటరీస్కూల్ టీచర్ల జీతాలకూ జిల్లా విద్యాశాఖాధికారి వార్షిక గ్రాంటు మంజూరు చేసేవారు. ప్రతి కింద రీ స్కూళ్ళ విషయంలో అయితే గ్రాంట్లు నిర్ణయించే టప్పుడు విద్యార్థులనుండి వసూలుచేసే ఫీజులద్వారా లభించే ఆదాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొనేవారు ఉపాధ్యాయుల జీతాలలో పదిశాతం వరకూ కంటిన్‌జెన్సీ క్రింద ఖర్చులను అనుమతించేవారని శ్రీ సరీన్ వివరించారు

గ్రాంట్లు అంచనా, ఆ మొత్తం సర్దుబాట్లలో చిక్కులు తటస్థించడంవల్ల జీతాల చెల్లింపులలో ఆలస్యమయేదనీ, అదృష్ట్యా జిల్లా పరిషత్తులు సమితులలోని టీచరుకు నేరుగా జీతాలు చెల్లించే బాధ్యతను 1968 ఏప్రిల్ ఒకటవతేదీనుండి ప్రభుత్వమే చేపట్టినదని ఆయన చెప్పారు.

ఆ తేదీకంటె ముందుకాలంలో జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులకు సర్దుబాటు చేయవలసిన్న మొత్తాలు ఆర్థిక చిక్కుల వల్ల చివరాలు లేనందువల్ల ప్రభుత్వ చెల్లింపులేకపోయి ది ఆ విధంగా జిల్లా పరిషత్తులకు 1 కోటి 78 లక్షలు, పంచాయితీ సమితులకు 1 కోటి 43 లక్షలు ఇవ్వవలసిఉన్నదని ఆయన చెప్పారు.

ఈ నిర్ణయం ప్రకారం ఇప్పుడు పరిషత్తులు చెల్లించే డబ్బునుండిము దుగా టీచర్ల బకాయిలు చెల్లించాలని జిల్లాపరిషత్తు, పంచాయితీ సమితులకు ప్రభుత్వం ఒక షరతు విధించినదని ఆయన చెప్పారు. ఆదిధంగా లభించే మొత్తంలో అవి తరువాత దాచాపు మూడవ వంతు నిధిని అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చని ఆయన అన్నారు

గోధుమ నేకరణ ధర పెంచేది లేదు

మంత్రి షిండే స్పష్టీకరణ

న్యూఢిల్లీ జూన్ 29 యు ఎన్ ఐ)

ఈ పంటకాలంలో మాత్రం గోధుమ సేకరణధరను హెచ్చించేదిలేదని అయితే వచ్చే సంవత్సరం ధరలను నిర్ణయించేటప్పుడు" రైతులకు లాభసాటి కాకపోతే గలమని కేంద్ర ఆహార సహాయ మంత్రి షిండే చెప్పారు.

అమెరికా తోడ్పాటుతో ఇరాన్‌లో బృహత్తర హెలికాప్టర్ స్థావరం

న్యూఢిల్లీ, జూన్ 29 (యు ఎస్ ఐ)

పర్షియాలోని హెలికాప్టర్ స్థావరాలలో 2వ స్థానం ఆక్రమించగల రెండవ పెద్ద స్థావరాన్ని ఇస్ఫహాన్ వద్ద నిర్మించే నిమిత్తం 500 మంది అమెరికన్లు ఈ సంవత్సరాంతంలోగా ఇరాన్‌కు రానున్నారు

సైనిక సన్నాహాలలో వైమానిక బలగం అభివృద్ధికి ఇరాన్ ప్రాధాన్యం ఇస్తున్నది. 100 హెలికాప్టర్లు 200 యుద్ధ విమానాలను ఇరాన్ కొనుగోలు చేయతలపెట్టినది.

గని ప్రమాదంలో 16 మంది మృతి

టోహన్ బర్గ్ జూన్ 29 ఎ పి)

బ్రిటిష్ పాలిత బంగారం గని గనులలోపలగా 15 మంది నీగ్రోలు, ఒక శ్వేతజాతీయుడు దుర్మరణం పాలైనారు

ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, జూన్ 29 (పి టి ఐ)

ఇంటర్ పరీక్షలు ఈ నెల 30 నుండి జరుగుతాయి. ఇవి జూలై 14 వరకు కొనసాగుతాయి. ఇంటర్ పరీక్షలకు 1,00,000 మంది విద్యార్థులు హాజరవుతారు. వీరిలో 40,000 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు. 60,000 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు. ఇంటర్ పరీక్షలకు 1,500 కేంద్రాలు ఏర్పాటు చేసారు.

ముఖ్య గమనిక

జూలై 5వ తేదీ విడుదల

శాంతిలో 5వ తేదీన 5 ఆటలు:
ఉ॥ 9-00 మ॥ 12-00 2-45 సా॥ 6-15, రా॥ 9-30.
శాంతిలో 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు రోజూ 4 ఆటలు:
ఉ॥ 11-00, 2-30, 6-15 9-30

అడ్వాన్స్ బుకింగ్

శాంతి-హైదరాబాద్‌లో

పంచాంగం

శనివారం, జూన్ 30

స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రమాది నామ సంవత్సర క్షేత్ర అమావాస్య సాయం గం 5-09 నిం॥ వరకు తదుపరి ఆషాఢ శుక్ల పాడ్యమి అర్ధరాత్రి గం 1-01 నిం॥ వరకు తర్వాత పునర్వసు వర్జ్యం ఉదయం గం. 11-16 నిం॥ నుండి గం 12-40 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ స్వీకృతులేవనూ వ్యాపారంగ సంబంధ విషయములూ గృహనిర్మాణమందు మార్పులూ, వ్యాపార సంబంధ విషయములూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములూ ఉద్యోగ ప్రయత్నములూ స్వీకృతులేవనూ ఏపనింగ సలకూ శుభముకాదు

వ్యాపార రంగం: వెండి బంగారములు యథాతథముగా నుండును నూనెలు, కూరగింజలూ, ప్రత్తి, జనపనార సాకులు, స్థిర ధర తగ్గును

ఆంధ్రభూమి

శనివారం 30, జూన్ 1973

అయోమయంలో పడిన వర్కింగ్ కమిటీ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మొన్నటి గురువారం సమావేశంలో సభ్యులందరూ "ధ్యానసమగ్నులు" అహోర విధానాన్ని, ముఖ్యంగా గోధుమల సేకరణ విజయ వైఫల్యాలను నమీక్షించి ఎవరికి తోచిన అభిప్రాయాలను వారు వెలువరించి, చివరకు నేటి పరిస్థితులలో ఇంతకంటె చేయదగినది ఏదీలేదనే నిర్ణయానికి వచ్చినట్టు కనపడుతున్నది. నదస్సులో పరస్పరం పొంతన కుదరని అభిప్రాయాలను అందరూ వెలువరించారు చివరకు వల్లవిమాత్రం టోకు వ్యాపార స్వాధీన విధానాన్ని సమర్థిస్తూ ఆలా పించడం. కూర్చున్నవారందరూ మానసికంగా ఏదోఇబ్బంది అనుభవించినట్టు తోపింపజేసారు. గోధుమ టోకు వ్యాపార స్వాధీనం విఫలమైందని లోలోపల ప్రతి వ్యక్తికి తెలిసినా, పైకిచెప్పడానికి సందేహించారు. పైకి అనేసి మరింత నిరాశ చెందడం దేనికని భావించి ఉంటారు అంచేత మాటల గారడీని ప్రయోగించారు ప్రొక్యూర్‌మెంట్ విధానంలో "అసమగ్రతలు"(అంటే ఏమిటో?)ఏమైనా ఉంటే వాటిని గుర్తించి, వివరంగా పరిశీలించి, అవసరమైన సర్దుబాట్లు చేయాలన్నారు. అది మున్ముందు బియ్యం వ్యాపారాన్ని లాక్కునే సమయంలో ఉపకరిస్తుందని సంతృప్తి పడ్డారు గోధుమ టోకు వ్యాపార స్వాధీనం చతికిల పడిందికదా, ప్రస్తుతానికి అక్కడితో ఆగితే బాగుంటుంది కదా! కాని, నిర్ణయించుకున్న పాలసీ, గెలిచినా వీగినా సరే, బియ్యానికి కూడా విస్తరింప జేస్తారట కాని మామకునే ప్రసక్తి లేదట. వెనుకంజవేసే ఆలోచన లేనేలేదని గంభీరంగా తీర్మానించారు. ఎవరిమట్టుకు వారు వ్యక్తిగతంగా సందేహాలతో బాధపడ్డారు కాని, అందరూ కలసి, విధానాన్ని మనంగా స్తుతించారు. ఇలాంటి సందర్భాలలోనే వర్కింగ్ కమిటీవారి ఆత్మవంచనా, పరవంచనా ప్రలోభం స్పుటంగా కనబడతాయి మొత్తంమీద చర్చ శాఖాచంక్రమణ న్యాయం సాగినట్టుగా కనపడుతోంది. ధనిక భూస్వాములు గోధుమ నిల్వలను దాచేసారనీ, మున్ముందు ఇంకా ఎక్కువ ధరలు కుతుతుందని అంచనా వేసుకున్నారనీ అంగీకరించారు. సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించలేదని నిట్టూర్చారు. రబీ పంట అంచనాలు గురికి బారెడు దూరంలో అతిశయోక్తిగా ఉన్నాయని ఇప్పుడిప్పుడు తెలిసినట్టు ఒప్పుకున్నారు. అక్రమ నిల్వలూ, భారీగా బ్లాక్‌మార్కెటూ, ఉన్నమాట వాస్తవమన్నారు అనగా నేడు ఆహారరంగంలో జరుగుతున్న దురాగతాలన్నీ వాళ్లకు తెలుసును.

కనీసం యథార్థాన్ని అంగీకరిస్తున్నందుకు వర్కింగ్‌కమిటీ వారిని అభినందించాలి అన్నీ తెలుసుకద్దా, అక్రమాలను అరికట్టడానికి ఏమి చేయదలచుకున్నారు? అవన్నీ నిజమేగాని, ప్రస్తుతానికి వాటి విషయంలో చర్యలు తీసుకొనే సంకల్పం లేదన్నారు ఇంకా కొంతకాలం నిరీక్షించి చూడాలట. గోధుమ సేకరణ అవసరాలకు తగినంతగా జరగాలంటే రెండేరెండుమార్గాలు ఉన్నాయి ప్రొక్యూర్‌మెంట్ ధర పెంచాలి. టి.ఎ. పాయ్‌గారి బృందం ఆ పద్ధతిలోనే ఆలోచించి సిఫారసు చేసింది. సరాసరి ధర పెంపుదల హానికరమని చెపుతూనే ఏదోపద్ధతిలో కొనసాగించాలని సూచించింది. ధర పెంచడానికి ఇష్టం లేనప్పుడు తద్వారా అనర్థాలు వస్తాయని భావించినప్పుడు నిర్బంధంగా ప్రొక్యూర్‌మెంట్ సాగించాలి మూడో మార్గం ఏముంది? మూడో మార్గం లేదని అంగీకరిస్తూనే మొదటి రెండు మార్గాలనూ తిరస్కరించారు ఇంకాఅధిక సేకరణ ఎలా సాధ్యం? దానికి ఒక చిట్కా చెప్పారు ధనిక భూస్వాములను బుజ్జగించి మంచి మాటలతో అక్రమ నిల్వలను బైటకు తీయడానికి ప్రయత్నిస్తారట వాళ్ళకు దేశభక్తినీ మానవత్వాన్నీ ప్రబోధిస్తే వాళ్ళలో హృదయ పరివర్తన కలుగుతుందని వర్కింగ్ కమిటీ సభ్యుల ఆలోచన "అయ్యా భూస్వామిగారూ! దేశంలో లక్షలాది జనులు ఆకలితో అలమటిస్తున్నారు: ఒక వంక కరువు తాండవిస్తునదీ: ఇలాంటి తరుణంలో తమకు సరకు దాచిపెట్టడం భావ్యంకాదు; దాన్ని విడుదల చేసి పుణ్యం కట్టుకోండి." అంటూ భూస్వాములను ప్రాధేయపడతారట అంతట భూస్వాములు అమాంతం పశ్చాత్తాపం కలిగి హృదయాలు కలిగి దాచిన సరకునంతా బైట పడేస్తారట ఇన్నేళ్ళ తర్వాత మన పాలకులకు మళ్ళీ గాంధేయ భావాలు పొటమరిస్తున్నాయి.

టోకు వ్యాపార స్వాధీన విధానం వివేకవంతం కాదేమోననే శంక వర్కింగ్‌కమిటీ సభ్యులలో చాలా మందిని వ్యక్తిగతంగా బాధించింది ఐతే ఉమ్మడిగా కూర్చుని "ఇంతకంటె భేషైన మార్గం లేదు" అని తలలూపారు. ఈ విషయాన్ని శాస్త్రీయ వాస్తవిక దృష్టితో లౌకిక సాధక బాధకాలను గుర్తుంచుకుని పరిశీలించాలనీ శాస్త్రీయ తమాయిస్తే బాగుంటుందేమో ఆలోచించాలనీ శ్రీ నిద్దార్థ శంకరరేగారు మందమందంగా సెలవిచ్చారు శ్రీ వలయార్‌రవి అనే సభ్యుడు మొత్తం నాయకత్వాన్ని విమర్శించారు స్వప్రయోజన పరుల కూటాలా, గుత్త వర్తకా వర్గమూ టోకు వ్యాపార స్వాధీనాన్ని ప్రతిఘటిస్తూ బహిరంగ ప్రచారం చేస్తుంటే, ఆ ప్రచారాన్ని ఎదుర్కోవడంలో [illegible] మాత్రమూ శ్రద్ధ వహించలేదని విమర్శించారు శ్రీసిద్ధార్థశంకరరేగారు నిదానం అవసరమని సూచిస్తే కమిటీ సభ్యులకు అభ్యంతరం లేదు అదేధోరణిని వేరే మాటలతో పత్రికలూ, నిష్పాక్షిక పరిశీలకులూ వెలువరిస్తే కమిటీవారు వాళ్ళకి దురుద్దేశాలు అంటగట్టారు. కొందరు సభ్యులు ఆహార కార్పొరేషన్ పనిచేసే తీరును తూర్పారపడుతూ కార్పొరేషన్ యంత్రాంగం అవినీతితో నిండిపోయి అసమర్థంగా పనిచేస్తున్నదని అభియోగిస్తే శ్రీ రవిగారు కార్పొరేషన్ సిబ్బంది తరపున ముందుకు వచ్చి సిబ్బంది సహకారం ప్రభుత్వానికి పూర్తిగా లభించేటట్టు తాను చూస్తానని అభయమిచ్చారు. కార్పొరేషన్ ట్రేడ్ యూనియన్‌తో ఆయనకేవో సంబంధాలు ఉన్నాయట ఆ కాస బాదరాయణ సంబంధాన్ని పురస్కరించుకుని మొత్తం సిబ్బంది తరపున ఉదారంగా హామీ ఇచ్చారు సాధ్యాసాధ్యాలు తర్వాత ఆలోచిస్తారు పోయి దేముడి? అక్రమ నిల్వలు చేస్తున్నవారినీ, బ్లాక్‌మార్కెట్ వాళ్ళనూ కఠినంగా శిక్షించి గట్టి చర్యలు తీసుకోవాలని శ్రీ కె డి మాలవ్యా సూచిస్తే ప్రొక్యూర్‌మెంట్‌కోసం బలవంతంగా సరకులాక్కునే ప్రసక్తే లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టంగా చెప్పేసారు.

సమస్తమూ గజిబిజి గందరగోళం నాలుగు గంటలసేపు జరిగిన చర్చ పర్యవసానమేమిటో సభ్యులకూ తెలియదు దేవుడికి అంతకంటె తెలియదు. దుస్సాహసంతో ఒక పాలసీని అమలులోకి తెచ్చారు అది కాస్తా విఫలమైంది ఇప్పుడేమి చేయాలో తెలియక తలకొక విధంగా మాటాడి, తాడూ బొంగరం లేని అభిప్రాయాలు ప్రకటించి, వ్యవహారాన్ని అంతటితో వదలేసారు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అంటే, దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ పాలసీలు నిర్ణయించే అత్యుగ్ర నాయక సమితి అలాంటి కమిటీ సభ్యులకు ముందేమి చేయాలో తెలియడంలేదు జరిగినది వర్కింగ్‌కమిటీ సమావేశ వలె అనిపించలేదు ఏదో వది మంది అనధికార సభ్యులు భిన్నాభిప్రాయాలవారు కేవలం కాలక్షేపానికి ఒక సెమినార్‌లో ఎలామాటాడతారో అలా ప్రసంగించారు ఇంత అయోమయంలో బియ్యంవ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకుంటారట ఐతే, ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారో ఇంకా నిర్ణయించలేదట అలా అస్పష్టంగా వదలేసినందువల్ల జరగబోయే హాని గురించి వాళ్ళు ఆలోచించలేదు.ఇప్పటి నుండి మార్కెట్‌నుండి బియ్యం నిల్వలు మాయమై బ్లాక్‌మార్కెటులో దాక్కుంటాయి వారి మానసిక శక్తిమీద వారికే స్వాధీనం తప్పిపోయింది. పరిస్థితుల్ని అదుపులో పెట్టలేక, స్పష్టమైన దృఢమైన పాలసీ అనుసరించలేక, అగ్రేసర నాయకులు త్రిశంకుస్థితిలో అగమ్యంగా తయనిస్తున్నారు తమ డోలాయమాన స్థితిని ప్రజలు పోల్చుకోరాదనే వృథా ప్రయత్నంలో మాటల గారడీతో సమస్యను కప్పదాటు చేస్తున్నారు. ఇది మరింత హానికే దారితీస్తుంది.

'శీఘ్రగతిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం'

ప్రధానికి పీడతల రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 29 (పి టి ఐ) ఉదవ పడాశిక ముగిసేలోగా శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని రాష్ట్ర విధానసభ స్పీకర్ శ్రీ పీతలర గాంధీ ప్రధాని ఇందిరాగాంధీకి కేంద్ర పడాశిక మంత్రి రాష్ట్రగవర్నరుకు వ్రాసినలేఖలలో విజ్ఞప్తి చేశారు

రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడియున్న తీవమైన విద్యుచ్ఛక్తి కొరత తీర్చడానికి ఈ ప్రాజెక్టు అవసరంకాబట్టి, శాశ్వతంగా తరువు పాతమన రాయలసీమ అంతటికి ఇదొక్కటే ప్రాజెక్టుకాబట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయడం అవసరమని శ్రీ రంగారెడి ఈ లేఖలో వివరించారు

ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించాలని శ్రీరంగారెడి కోరారు

కరీంనగర్ జిల్లాలో కరవు పనుల అమలు పట్లు సరీన్ సంతృప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూన్ 29

కరీంనగర్ జిలాలో కరవు సహాయక పనులు అమలుపరచిన తీరు పట్ల గవర్నర్ సంతోషాలు శ్రీ హెచ్ సి సరీన్ తన సంతృప్తిని ప్రకటించారు.

శ్రీ సరీన్ జిల్లాలో జరిపిన రెండురోజుల పర్యటనలో వివిధ అభివృద్ధిపనులను తనిఖీ చేశారు. విశ్రాంతి సమయంలో పలువురు సహకారంతో కరవు పనులు కొనసాగడాన్ని ఆయన ప్రశంసించారు. జిల్లాకు కేటాయించిన కరవు సహాయం నిధులను సక్రమ పద్ధతిలో వినియోగించారని, ఈ నిధులతో చేపట్టిన పనులు జిల్లాకు లాభదాయంగా ఉపయోగపడేలా వున్నాయని ఆయన అన్నారు.

జిల్లాలో కరవుపనులకు 180 లక్షలను ఖర్చు చేశారని పేర్కొంటూ 170 రోడు పనులు 115 ఇరిగేషన్ పనులు, 820 కమ్యూనిటీ ఇరిగేషన్ బావులను తీసుకోవటం పూర్తి చేశారని చెప్పారు

మల్యాల ప్రాజెక్టు సమితిలో నిర్వర్తించిన పూర్ గామ కమ్యూనిటి ఇరిగేషన్ బావి ఆయన తనిఖీ చేశారు కొద్ది రోజుల కితమే తవ్వకం పూర్తయిన ఈ బావి ఆధారంతో ఆరు హెక్టారుల పొలం సాగుచేశారు శ్రీ సరీన్ కమ్యూనిటి బావుల ప్రత్యేకంపట్ల సంతృప్తిని వ్యక్తంచేసూ ఈ బావుల నిర్మాణ పథకాన్ని విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ శ్రీ వి.కె శ్రీనివాసన్‌కు ఆదేశించారు.

జిల్లా అధికారులకు ప్రశంస

కరీంనగర్ జిలాలో ఆంధ్రప్రదేశ్ సచివాలయ కార్యక్రమాల అమలుపట్ల జిల్లా అధికారులు చూపుతున్న శ్రద్ధను పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. సత్యనారాయణరావు అభినందించారు ఈ నెల 28వ గంగాధర సమితిలోని వెదిర గామ రాజాజీ హరిజన కాలనీకి శ్రీ సరీన్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పసంగిస్తూ ఆయన కలెక్టర్‌ను ప్రశంసించారు

బేక్‌లైట్ హైదరాబాద్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ 188/184 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్-3 ఆం.ప్ర

వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటన

1956 కంపెనీల చట్టం సెక్షన్ 178తో కలుపబడిన వివరణాత్మకమైన జాబితాతో కూడిన బాటాదారులకు విడిగా పంపిన ముఖ్య ప్రకటనలోగల వివరములను మరియు 1972 డిసెంబరు 31న తేదీతో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ చేయబడిన బ్యాలెన్సు మరియు ఇతర వ్యాపార స్థితిగతులను పరిశీలించి దృష్టిలో పెట్టుకొని కంపెనీ 26వ వార్షిక సర్వసభ్య సమావేశము కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయము 188/184 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3 ఆంధ్రప్రదేశ్‌లో 24-7-1973వ తేదీ మంగళవారం ఉదయం 10-30 గంటలకు జరుగును.

కంపెనీ సర్వులు రిజిస్టరు 1973జూలై 19వ తేదీ నుండి ఆగస్టు 7వ తేదీవరకు కొనుగోలు కలుపుకొని మూసివుంచబడును

బోర్డు ఆదేశానుసారం

వి. కె మూర్తి

సెక్రటరీ

సికింద్రాబాద్, ఆంధ్ర

తేదీ: 30-6-1973

గమనిక: కంపెనీ సర్వులు పైన పేర్కొన్న సర్వసభ్య సమావేశానకు హాజరయ్యే అర్హతగల సభ్యులు తమ తమకు బదులు ప్రతినిధులు ఓటుచేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సర్వులై వుండనవసరం లేదు

డివిడెండ్ వారెంట్లు, తీర్మానించినచో 24-7-1973వ తేదీనాటికి కంపెనీ రిజిస్టరులో రిజిస్టరైన బాటాదారులకుపంపబడును.

చిరునామా మార్పు ఏమైనా వున్నచో కంపెనీకి వెంటనే తెలియచేయవలెను

విశాఖపట్నం పోర్టు ట్రస్టు టెండరు ప్రకటన

"ఇ" కాంపిలో కి లక్షల లీటర్ల కెపాసిటీ గల పాక్షికమైన అండర్ గ్రౌండ్ రిజర్వాయరును, నిర్మించు పనికి అనుభవజ్ఞులగు కాంట్రాక్టర్ల నుండి విస్తృత పారాలో సీలుచేయబడిన టెండరు కోటేషనులను ఆహ్వానిస్తారు. 98,125/- టెండరు ఫీజు ఇండియన్, విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి 18-7-73వ తేది మధ్యాహ్నం 3-00 గంటలవరకు స్వీకరింపబడును టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-05 గంటల తరువాత హాజరయ్యే టెండరుదార్ల సమక్షంలో తెరవబడును

2 టెండరుపారాలు మరియు ప్రొవిజినల్ అకౌంటుపారాలు మరియు ప్రొవిజినల్ అండర్ గ్రౌండ్ రిజర్వాయరు, విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి అందచేసే దరఖాస్తులో బాటుగా ప్రైవేట్ అండర్ గ్రౌండ్ రిజర్వాయర్ అండ్ లీడ్ ఎకౌంట్స్ ఆఫీసు నకు పంపిన రొజువారీ నివేదిక ఆధారపడి దరఖాస్తులో (i) పెట్రోలు ఎ [illegible] తెలియచేయాలి (ii) టెండరు దేయాలని అభిలషించే కాంట్రాక్టరు పేరు (iii) ఆతని చిరునామా స్పష్టంగా రాయాలి

3. టెండరుపారాలు అరీదు మనియార్డర్ ద్వారా [illegible] పక్షంలో టెండరు పారాలు ఎ [illegible] ఆ పని పేరును పని [illegible] జాబితాలో స్పష్టంగా తెలియ [illegible] పూర్ వివరాలను తెలియచేయని [illegible] టెండరు పేపర్లు ఇవ్వబడవు. దీనికి [illegible] ప్రమాణాలు కాయ్యలుకాదు

4. [illegible] టెండరుదారు రు. 94,[illegible] తక్కువ లేకుండా గల [illegible] పనులను అనర్హపరచి పంపాలి. ఈ [illegible] టెండరు పారాలకి మరియు టెండరు పారాలతో కలిపి పంపాలి లేకపోతే [illegible] పారాలు ఇవ్వబడవు మరియు [illegible] పెనాల్టీకు వేయబడతాయి.

5. [illegible] చూపకుండా ఏపార్టీ [illegible] పేపర్లను ఇవ్వకుండుటకు [illegible] వారికి హక్కు గలదు

చీఫ్ ఇంజనీర్

సరీన్ గోదావరి బరాజ్ సందర్శన

రాజమండ్రి జూన్ 29 (పి.టి.ఐ)

మూడ్రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ హెచ్. సి. సరీన్ మొన్న సోమవారం నిర్మించిన గోదావరి బరాజ్‌ను పరిశీలించారు. ప్రస్తుతం కొత్తగా నిర్మిస్తున్న గోదావరి బరాజ్‌కు రాష్ట్ర గవర్నర్ శంకుస్థాపన చేసారు శ్రీ హెచ్. సి. సరీన్ మొన్న సందర్శించారు

గోదావరి బరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఆర్ సి. రావు బరాజ్ నిర్మాణంలో ఇప్పటవరకు సాధించిన పురోగతిని శ్రీ సరీన్‌కు వివరించారు బరాజ్ నిర్మాణం 1974 జూన్‌లో పూర్తికాగలదని భావిస్తున్నారు

బరాజ్ నిర్మాణం పని ధవళేశ్వరం విభాగంలో కూడా ఏకకాలంలో అమలు జరగడానికి వర్తమాన సంవత్సరం బడ్జెట్ కేటాయింపును రెండు కోట్ల 71 లక్షల రూపాయలకు హెచ్చించారు. ధవళేశ్వరం విభాగంలో స్లూయిజులు నిర్మించే పనులు పరిధిలకాలం గడచిన తర్వాత వర్షాకాలం ఎర్లీ ప్రారంభిస్తారు.

తూర్పు గోదావరి జిలా కలెక్టర్ శ్రీ సయ్యద్ హైదర్‌రజా, జిలా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హనుమంత నాయుడు ధవళేశ్వరం వద్ద శ్రీ సరీన్‌కు స్వాగతం చెప్పారు

శ్రీ సరీన్ విలేకరులతో మాట్లాడుతూ, బరాజ్ నిర్మాణం పనులకు ధనాభావం అడ్డురాదని, నిధులతో పాటు ఉక్కు, సిమెంటువంటి వస్తువులను కూడా సరఫరా చేస్తారని హామీ ఇచ్చారు

గుజరాత్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీతప్పని సూచన

అహమదాబాద్, జూన్ 29 (పిటిఐ)

గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని తిరుగుబాటువర్గంవారు పార్టీ నాయకత్వానికి తమ అభ్యర్థిని జూలై 2వ తేదీన గాని, 3వ తేదీనగాని నిర్ణయించు కుంటారని తిరుగుబాటువర్గం ప్రతినిధి శ్రీ అమృత్ దేశాయ్ చెప్పారు

నూతన నాయకుని ఎన్నికకోసం రెజిస్లేచర్ పార్టీ సమావేశంజరగడానికిపూర్వమే ఒకటి రెండు రోజులలో తాము నిర్ణయం గైకొంటామనిఆయన విలేకరులతో చెప్పారు

పోటీ లేకుండా నాయకుని ఎన్నిక జరిగితే తమవర్గం హర్షిస్తుందనీ అయితే పోటీ జరిగే అవకాశాలు లేకపోలేదని శ్రీ దేశాయ్ చెప్పారు.

పాకిస్తాన్ దిగుమతి విధానం సడలింపు

రావల్పిండి, జూన్ 29 (యు పి ఐ)

విదేశీవాణిజ్యాన్ని ప్రోత్సహించి, దేశంలో ధరలను తగ్గించడానికి ఉద్దేశించి పాకిస్తాన్ ఎగుమతిదిగుమతుల విధానాన్ని సడలించినది

1973-74 సంవత్సరపు దిగుమతి విధానంలో 327 పద్దులను స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి అనుమతించిన వస్తువుల జాబితాలో చేర్చారని వాణిజ్యశాఖ కార్యదర్శి ఆజాజ్ అహమ్మద్ విలేకరులతో పసగించినప్పుడు చెప్పారు.

ఎగుమతులద్వారా విదేశీమారక ద్రవ్యం ఆర్జించుకోవాల్సిందే ఎగుమతుల విధానం లక్ష్యమని దేశంలో ఉత్పత్తిపెంచడం దిగుమతి విధానం లక్ష్యమని ఆయన చెప్పారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మార్చ్ శ్రీ కె. అబ్దుల్‌కాదిర్ అండ్ కంపెనీ

29-6-1973

తెల్ల జొన్నలు	155-00	160-00
దప్పి	134-00	136-00
దప్ప "	134-00	135-00
మక్కలు	400-00	480-00
కందులు	175-00	180-00
ఎర్ర కందులు		
విత్తనపి	150-00	160-00
పెసలు	200-00	280-00
మినుములు	190-00	200-00
శనగలు	180-00	185-00
ఉలవలు	126-00	128-00
కొర్రలు	140-00	215-00
సజ్జలు	120-00	126-00
తైదలు	115-00	120-00
మర్కజొన్నలు	128-00	132-00
పిట్టి	350-00	440-00
రింగపంట	300-00	415-00
ఎర్రిగడ్డ	—	—
ఉల్లిగడ్డ	55-00	70-00
ఉసిరులు	224-00	225-00
నువ్వులు	350-00	380-00
ఆముదములు		
పెద్దవి	418-00	420-00
అముదాలు	250-00	255-00
పెద్ద కందివప్పు	245-00	250-00
చిన్న కందివప్పు	210-00	230-00
మిరపపప్పు	270-00	275-00
పెసరపప్పు	290-00	310-00
శనగపప్పు	200-00	205-00
పుట్టశనగపప్పు	213-00	215-00
చింతపండు	240-00	254-00
[illegible]	260-00	275-00

దక్షిణాది రాష్ట్రాల వెనుకబడిన తరగతుల సమ్మేళనం

కొండాలక్ష్మణ్ సూచన

హైదరాబాద్, జూన్ 29

దక్షిణాది రాష్ట్రాల వెనుకబడిన తరగతుల సమ్మేళనం నిర్వహించాలని, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలు పాల్గొనే సమ్మేళనాన్ని వెంగుళూరులో జరపడం అభిలషణీయమని మాజీ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సూచించారు

ఇదివరకు హైదరాబాద్‌కువచ్చిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌ను గత ఆదివారంనాడు తమ నివాసానికి ఆహ్వానించిన సందర్భంలో శ్రీ కొండా లక్ష్మణ్ ప్రస్తావన చేశారు

సమ్మేళనానికి పథకాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆహ్వానించాలనికూడా ఆయన సూచించారు

శ్రీ కొండాలక్ష్మణ్‌సూచనను విధానసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. జగన్నాథరావు, మాజీ మంత్రి డాక్టర్ ఎం ఎస్. లక్ష్మీకాంతయ్య, శ్రీయుతులు కె వి. కేశవులు, బరేని లింగయ్య, దేవీ ప్రసాద్ యాదవ్, శ్రీమతి కమలమ్మ బలపరచారు.

శ్రీ కొండాలక్ష్మణ్ సూచనపట్ల శ్రీఅర్స్ హర్షం వెలిబుచ్చుతూ, దక్షిణాది ఇతర రాష్ట్రాలలోని వెనుకబడిన తరగతుల నాయకులతో సంప్రతించిన పిమ్మట సమ్మేళనాన్ని నిర్వహించవచ్చునని అన్నారు.

ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది సంఘం హైకోర్టు శాఖ

హైదరాబాద్, జూన్ 29

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది సంఘం హైకోర్టు శాఖ సభ్యులు ఇదివరకు సమావేశమై 1973-74 సంవత్సరానికి తమ క్రింతివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు: శ్రీ సిద్దాసకీర్ బేగ్, ఉపాధ్యక్షులు: శ్రీ సిద్దికీఅహ్మద్, కార్యదర్శి: శ్రీ ఆర్ తోంపు సహాయ కార్యదర్శి: శ్రీ కరసింగరావు, కోశాధికారి: శ్రీ ఎస్ గోవిందరాజు

విద్యుత్ పరికరాల దిగుమతికై రాష్ట్రాల మంత్రులకమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 29 (యు.ఎన్ ఐ)

అధికప్రజాధికార అధికారాలంగాదిగుమతి అవసరాలను తీర్చేనిమిత్తం 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగగల థర్మల్ హైడ్రో విద్యుత్ పరికరాలను దిగుమతి చేసుకోవడానికి దేశీయ పరికరాలను పరిశీలించిన కమిటీ సిఫార్సుచేసింది.

ఏడురాష్ట్రాల విద్యుత్ మంత్రులు సభ్యులుగాగల ఈ కమిటీ నివేదికను ఇటీవలనే కేంద్ర విద్యుత్ మంత్రివర్గాలకు సమర్పించారు.

ఇదివ ప్రణాళికలో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాన్ని వాయ్యంలేకుండా అమలుజరుపాలని ఇందుకోసం అవసరమైతే సొమ్ము గిని దిగుమతి చేసుకోవాలని అందులో సిఫార్సు చేసారు

గతసంవత్సరం రాష్ట్రాల విద్యుత్ మండళ్ళు విద్యుచ్ఛక్తి కొరతవల్ల సమావేశంలో ఈ కమిటీని వెంటనే వేయాలని

ఇదివ ప్రణాళికలో విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహించడానికి దేశీయ పరికరాలు సరిపోకపోతే దిగుమతి చేయవలసిన విద్యుత్ పరికరాలను ఈ కమిటీ అన్వేషించాలి.

కోత సమయాల్లో మేర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన రాష్ట్రాలు ప్రవేశపెట్టిన పథకాలను [illegible] కమిటీ సిఫార్సుచేసింది.

నగరంలో "తాత-మనవడు" చిత్రం శతదినోత్సవం

(ఆంధ్రభూమి పత్రికా విలేకరి)

హైదరాబాద్ జూన్ 29

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్‌వారి "తాత-మనవడు" చిత్రం శతదినోత్సవం నేటి ఉదయం సంగీత్ టాకీస్‌లో జరిగింది "ఆంధ్రజ్యోతి" పత్రికా సంపాదకులు శ్రీ నార వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను పంపిణీచారు ఈ ఉత్సవానికి నిర్మాత శ్రీ పి నాథ్, దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, చిత్రంలోని నటి నటులు, సాంకేతిక నిపుణులు హాజరైనారు.

శ్రీ నార వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాధారణంగా రాజకీయ నాయకులు, పత్రికా రచయితలు సినిమావారికి ప్రణాళి ప్రాయాన్ని మలచాలని సలహాఇస్తు ఉంటారు అయితే ఆ రాజకీయ వాదులకాని, పత్రికా రచయితలుకాని ప్రణాళి ప్రాయాన్ని మలచడానికి ప్రయత్నం చేయదంలేదని, వారే ప్రణాళి వాయం వెనుక పోతున్నారని అన్నారు ఈవిషయాన్ని ఇటీవలరాష్ట్రంలో జరిగిన విద్యుదుత్పాదనం స్తంభించినదని అన్నారు అటువంటి సమయంలో ప్రదానంగా రాష్ట్రపరము పరిశ్రమాభివృద్ధినిసినిమావారిని ప్రణాళి ప్రాయాన్ని మలచాలని కోరడం సబబుకాదని అన్నారు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు 'తాత మనవడు' చిత్రంలో ఎవరు కథానాయకుడు అన్న ప్రశ్న నేడు దీని లో తాత పాత్రధారి సంగీతరావు తండ్రి పాత్రధారి సత్యనారాయణ, మనవడి పాత్రధారి రాజబాబు ముగురూ కథా నాయకులేనని అన్నారు అయితే నిజానికి ఈ చిత్రంలో దర్శకుడే కథా నాయకుడు అని కూడా అన్నారు నిర్మాత రామప కూడా బాలా తక్కువ స్థితి నుండి పైకి వచ్చిన వారని ఆయన కూడా అభినందనీయుడని అన్నారు.

డాక్టర్ సి నారాయణరెడ్డి చిత్రంలో పాత్రల గుణ విశ్లేషణ చేస్తూ పసంగించారు. రంగారావు అంజలి, గుమ్మడి రాజబాబు, అల్లురామలింగయ్యతదితర నటీనటులంతా పాత్రలకు సంపూర్ణత్వాన్ని కల్పించారని అన్నారు

తర్వాత శ్రీ అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పంపిణీదారు శ్రీ శేషవరావు సంగం థియేటర్ యాజమాన్య వర్గం తరపున నిర్మాత కె రామప కు నిర్మాత తరపున నటులు శ్రీయుతులు రంగారావు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాజబాబు సత్యనారాయణ, అల్లు రామలింగయ్య కొమ్మినేని శేషగిరిరావు, నటీమణులు అంజలీదేవి రాజసులోచన రేలంగి, మంజుల తదితరులు సి నారాయణరెడ్డి కొసరాజు, రామప్పయ్య చౌదరి, సుంకర సత్యనారాయణ నేపథ్య గాయకుడు రామకృష్ణ సంగీత దర్శకుడు రమేశ్ నాయుడు కెమెరామెన్ కన్నప్ప మెకప్, స్టిల్ ఫోటోగ్రాఫర్ తదితరులకు జ్ఞాపక చిహ్నాలను బహూకరించారు

సంగంథియేటర్ సిబ్బందికి నెల రోజుల జీతాన్ని బోనస్‌గా కూడా పకటించారు.

ఆ తర్వాత శ్రీ రంగారావు, శ్రీగుమ్మడి శ్రీమతి అంజలి, శ్రీ రాజబాబు, శ్రీ సత్యనారాయణ, శ్రీమతి రాజసులోచన, శ్రీ అల్లురామలింగయ్య తగు విధంగా పసంగించారు

'తాత-మనవడు' చిత్రం హైదరాబాద్ సంగంతోపాటు విజయవాడ వినోదా పిక్చర్‌ప్యాలెస్ గుంటూరు హరిహర మహల్, తిరుపతి పిక్చర్‌ప్యాలెస్, నెల్లూరు

వర్షాభావం వల్ల వరంగల్ జిల్లాలో పైర్లు ఎండిపోతున్న స్థితి

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూన్ 29

వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురవని కారణంగా దాదాపు 2 లక్షల ఎకరాల విస్తీర్ణంలోని పునాస పంట పైర్లు ఎండిపోయే స్థితి ఏర్పడింది. వర్షాలు కురుసాయనే ఆశతో రైతులు వరి విత్తనాలను అలుకుడు చేశారు. రైతులు ఎంతో ఆశతో పాగుచేసిన పేరుశనగ, పెసర,సజ్జ జొన్న పంట మొక్కలు కూడా ఎండిపోతున్నాయి ఈ పరిస్థితి ఇలా వుండగా, పశువులుమేత దొరకక రైతులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు,

రెండు మూడు రోజులలో వర్షాలు కురవని పక్షంలో కనీసం 20 శాతం పునాస పంటైనా దక్కకోసుందని ఆశిస్తున్న రైతులకు ఆశాభంగమే కలుగుతుంది

సరోజినీ ఆస్పత్రిలో కనుగ్రుడ్లకు అమర్చే అద్దాల ఉత్పత్తి కేంద్రం

జూలై ఒకటవతేదీనప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 29 (యుఎన్ఐ)

సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో జూలై మొదటి తేదీన కను గుడ్లకు అమర్చే కంటి అద్దాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసున్నారు ఈ కేంద్రానికి రాష్ట్ర గవర్నర్ సంజీవయ్య వి. కె రావు ప్రారంభోత్సవం చేస్తారు.

మన దేశంలో ఇట్టి కేంద్రాన్ని ఏర్పరచడం ఇదే ప్రథమం. కనుగుడ్లకు అమర్చే ఈ అద్దాలు కంటిపటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారికి [illegible]

పెద్దిపాలెం దగ్గర జీపు లారీకి ఢీకొని ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూన్ 29

బిట్రవలస విశాఖపట్నం గాండ్రటంక్ రోడ్డులో గల పెద్దిపాలెం సమీపంలో గత సోమవారం ఒక జీపు లారీని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్టు ఇక్కడికి అందిన వార్తలు తెలుస్తున్నాయి

15 మందితోబయలుదేరిన ఒక జీపు విశాఖపట్నం ప్రయాణంలోనున్న లారీ సింగనబంది నుండి విశాఖపట్నం వైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి సత్యనారాయణ రెడ్డి చెప్పారు

అనేకోడ్డుపై వచ్చివున్న లారీని అధిగమించడానికి జీపు డ్రైవర్ ప్రయత్నించే సందర్భంలో ఎదురుగా వస్తున్న మరో లారీకి జీపు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో 20 సంవత్సరాలు గల ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు మరో వ్యక్తి కుడి కాళ్ళు తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్సకు ఆస్పత్రిలో చేర్చారు ఈ ప్రమాదం సంభవించినపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

కేరళ విధానసభ నుండి వాకౌట్

తిరువనంతపురం, జూన్ 29 (యు ఎన్ ఐ)

సర్దార్ అలూవాలియా సమ్మె చేస్తున్న కర్లు గత పార్లమెంటులోపై మోస్తున్న పోలీసులు లాఠీ దాడి చేసిన సంఘటనపై పశ్చాత్తాప అనుసరిస్తున్న వెంకటికి నిరసన తెలుపుతూ కేరళ విధానసభలోని సతపక్ష సభ్యులలో ఒకవర్గం వాకౌట్ చేసినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరీ డెవలప్‌మెంట్ శాఖ

జి.ఓ. 7488

గామ్స్ - మిల్క్ పామ్ మేనేజరు కార్యాలయము
ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్
వరంగల్-1

చిట్ టెండరు ప్రకటన నం. 194/73-74

హన్మకొండ మరియు కాజీపేట టౌన్‌షిప్‌లో పాలను సరఫరా చేయుటకు గుర్తింపబడిన రవాణా కంటాక్టర్లు మరియు బాబానుల యజమానుల నుండి దిగువ సంతకం చేసినవారికి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

స్థానిక సరఫరా

మార్గం పేరు	ట్రిప్పుల సంఖ్య	రామపోగు దూరం కిలోమీటర్లలో
వరంగల్ డైరీ కాజీపేట	1 ఉదయం	10 కి.మీ. మీటరు
వరంగల్ డైరీ	సాయంత్రం	40 కి.మీ. మీటరు

కాంట్రాక్టు గడువు ఒక సంవత్సరమువుండును

టెండర్లు దిగువ సంతకం చేసినవారి కార్యాలయమునకు 27-7-1973వ తేది మధ్యాహ్నం 2-00 గంటలలోగా చేరాలి మరియు టెండరు ఆరోజున సాయంత్రం 4.00 గంటలకు ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్ వరంగల్‌లో తెరవబడును

పాల రవాణా కాంట్రాక్టు పూర్తి వివరాలు మరియు నిబంధనలను మేనేజరు, ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్, వరంగల్ వారి కార్యాలయము నుండి 27-7-1973వ తేది వరకు పనిదినాలలో ఉదయం 11-00 నుండి 2-00గంటల వరకు రు 10/- చొప్పున చెల్లించి పొంద వచ్చును.

"1984-కిపిల్ లవ్‌డర్ అన్ స్కిమ్స్ అఫ్ గవర్నమెంట్ టేకింగ్ (4) అండర్ మిసిలేనియస్ స్కీమ్స్ ఇన్ ఎంపి ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్ వరంగల్ (6 డిడక్ట్ రెసీట్ అండి రిటర్న్ అన్ కేపిటల్ ఎక్సిండ్. అండర్ రెసీట్స్, సేల్ ఆఫ్ టెండర్ ఫారమ్స్)"

పై తర్వాత పెట్టి ఒంటాయ ప్రైజు రు. 1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) లను మేనేజరు ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్ వరంగల్ వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్‌గా పంపాలి

ఎస్. పాండురంగారావు

మేనేజరు

ఇంటెన్సివ్ మిల్క్ సప్లయ్ స్కీమ్

వరంగల్ 1

(DIPR & T-583

ఎంతో విశిష్టమైన ఫిల్టర్‌తో సంపూర్ణమైన రుచి నిస్తుంది



విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్

అత్యధిక వెల 90 పైసలకు 10. స్థానిక పన్నులను అనుసరించి

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి శ్రేష్ఠమైన తయారీ.

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో కనుక్కారమైనది! ఇది క్రొత్త పొక్కులా తీసికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కనిన నీళ్లలో కూడ! దీని తక్కువ మోతాదులు బాగా నీళ్ళలో కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడమును ప్రారంభించండి— సూపర్ 777 ఉతికే బార్!

vilipi hpma 6A/73 TE

చైనా అణ్వస్త్ర పరీక్షపై ఆస్ట్రేలియా ఆక్షేపణ

కెన్బెరా, జూన్ 29 (యు పి)

చైనా అణ్వస్త్ర పరీక్షపై ఆస్ట్రేలియా ప్రధాని విటామ్ నిన్న తీవ్రనిరసన తెలియజేసారు.

పెకింగ్‌లోని ఆస్ట్రేలియా రాయబారిని చైనాఅధికారులకు [illegible] తెలియచేసి నదిగాను అణ్వస్త్ర పరీక్షలను ఆపివేసి ఇతర దేశాలతో సహకరించవలసినదిగా కోరాని ఆదేశించారు

ఫ్రాన్స్‌మాదిరిగానే చైనాకూడా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరపడంలో ఆస్ట్రేలియా బాధ్యతవున్నదని విటామ్ అన్నారు

అల్జీరియా అధ్యక్షుని ప్రత్యేకదూత ఢిల్లీ సందర్శించే సూచన

అలీనదేశాల మహానభ

సందర్భంగా సంప్రదింపులు

న్యూఢిల్లీ జూన్ 29 (యు ఎస్ ఐ)

వచ్చే సెప్టెంబరులో అల్జీర్స్‌లో జరుగబోయే అలీనదేశాల శిఖరాగ్ర సమావేశం గురించి సంప్రతింపులు జరిపే నిమిత్తం అల్జీరియా అధ్యక్షుడు హారీ బౌమెడిన్ ప్రత్యేకదూత మహమ్మద్ బెజీద్ త్వరలో భారతదేశం సందర్శించడం సంభవం

బి.ఏ.బి.ఎస్.సి.2వభాగం పరీక్షల్లో తప్పిన వారికి గ్రేస్‌మార్కులకై విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 29

విద్యార్థి నాయకుడు, తెలంగాణా విద్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీ డి కాళిదాస్ నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్‌ను కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. బి ఏ, బి ఎస్ సి బి కాం, 2వ భాగంపరీక్షల ఫలితాలను పునఃపరిశీలించి పరీక్షల్లో తప్పిన వారందరికీ 30గ్రేస్ మార్కులిచ్చి ఫలితాలు తిరిగి ప్రకటించాలని కోరారు

వైస్‌ఛాన్సెలర్ ఆ ప్రతినిధివర్గంవిజ్ఞప్తిని సానుభూతితో స్వీకరించి గ్రాడ్యుయేషన్ స్థాయిలో అన్ని శాఖలలోనికి ఒకేరీతిగా సౌకర్యాన్ని కల్పిస్తామనీ పునఃపరిశీలన అనంతరం పరీక్షా ఫలితాలను ఆయా కళాశాలలకు పంపే ఏర్పాట్లు చేసామనీ హామీ ఇచ్చారు.

ఈ ప్రతినిధి వర్గంలో లా కాలేజి విద్యార్థులు శ్రీ డి. నీలేంద్రరావు, అమృత లాకాలేజ ఎ వి కాలేజి విద్యార్థి శ్రీ చంద్రశేఖరరావు మహబూబ్‌నగర్ కళాశాల విద్యార్థి శ్రీ బి వేణుగోపాల్ ఉన్నారు

వాటర్‌గేట్ వ్యవహారంలో జాన్ డీన్ 'ప్రధానపాత్రధారిగా' వైట్‌హౌస్ కథనం

వాషింగ్టన్ జూన్ 29 (యు పి ఐ, ఎ పి)

వాటర్‌గేట్ ఉదంతాన్ని కప్పిపుచ్చడానికి జరిగినయత్నాలలో మాజీ న్యాయ సంహాదారు జాన్‌డీన్ "ప్రధానపాత్రధారి" అని వైట్‌హౌస్ నిన్న ఆరోపణ చేసింది

నిన్నటిరోజున వైట్‌హౌస్‌నుండి జారీ అయిన అధికారపత్రంలో పైఆరోపణ ఉన్నది ఈ పత్రాన్ని వాటర్‌గేట్ వ్యవహారంపై దర్యాప్తు జరుపుతున్న సెనేట్ కమిటీకి అందించారు ఈ పత్రాన్ని కమిటీలో చదివినప్పుడు టెలివిజన్‌ద్వారా దేశమంతటా ప్రసారమైనది

అంతకుముందు పౌరహక్కులరాష్ట్రీయికి తెందిన రిపబ్లికన్ సెనేటర్ ఎడ్వర్డ్‌గుర్నీ నాలుగుగంటలసేపు జాన్‌డీన్‌ను ప్రశ్నించారు గతవిషయ మాహాంతం లేక మార్చి వరకు వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చే యత్నాలగురించి నిక్సన్ ఏమితెలియదనేవిషయం"అని ఆయన తనకు తెలిగిన నిజాలాలి పాయంగా ప్రకటించారు.

'వాటర్‌గేట్‌లోని డెమొక్రటిక్ పార్టీ కేంద్రకార్యాలయంలోకి అక్రమంగా జొరపడాలనే ప్రతిపాదన గురించి జాన్ డీన్ కు తలుసుననీ దానిని తిరస్కరించడంలో ఆయన పాల్గొన్నాడనేది స్పష్టపడినవిషయమే" అని వైట్‌హౌస్ పత్రం పేర్కొన్నది అయితే ఆ పత్రంగురించి ఆయనకు ఎంతవరకు సమ్మతించారనేది ఇంకా నిర్ధారణ కాలేదు

"అయితే వాటర్‌గేట్ ఉదంతాన్ని కప్పిపుచ్చడంలో జాన్‌డీన్ ప్రధానపాత్రధారి అన్నదాన్ని సంశయించడానికి హేతువేమీ లేదు అందుకు స్వతంత్రా ప్రేరణలుకూడా ఆయనకు ఉండిఉండవచ్చు కాని దానిని కప్పిపుచ్చడం ఆయనకు స్వయంగానే చాలా ప్రయోజనకరం"

మే 22వ తేదీ తర్వాత వాటర్‌గేట్ వ్యవహారంపై వైట్‌హౌస్ అధికార ప్రకటన జారీ కావడానికిది ప్రథమం వాటర్‌గేట్ వ్యవహారానికి సంబంధం వేయడం, తర్వాత దానిని కప్పిపుచ్చడానికి యత్నాలు జరపడం గురించి నిక్సన్‌కు ఏమీ తెలియదని మే 22 నాటి పరటన పేర్కొన్నది

వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడంలో నిక్సన్ ఎన్నికల ప్రచారం ప్రధాన జారీ కారి జాన్‌మిచల్‌కు కూడా సంబంధం ఉన్నట్టు వైట్‌హౌస్ ఆరోపించింది

వాటర్‌గేట్ భవనంలోకి అక్రమంగా జొరబడే యత్నం జయటపడిన తర్వాత రెండు రోజులకు, జూన్ 19న, ఆ వ్యవహారాన్ని కప్పిపుచ్చే పథకం రూపొందించేందుకు జరిగిన సమావేశం మిచల్ పాల్గొన్నట్లు ఆ అధికార పత్రం ఆరోపించినది

